అతడు : అ అనురాగం, ఆఅ ఆనందం, అక్షరాలు అవే అయినా అర్థాలు వేరు,

అక్షరాలు అవే అయినా అర్థాలు వేరు చెప్పండీ సరికొత్త పాఠాలు మాష్టారు.,

ఇక, చెప్పండీ సరికొత్త పాఠాలు

ఆమె : నెలవంక కంటబడితే కలువమ్మ నవ్వుతుంది ఆఆఆఆ ఓఓఓఓ

నెలవంక కంటబడితే కలువమ్మ నవ్వుతుంది, గోరింక వెంటబడితే చిలకమ్మ కులుకుతుంది

గోరింక వెంటబడితే చిలకమ్మ కులుకుతుంది ఎందుకో తెలుసుకో ఎందుకో ఓ ఓ ఓ తెలుసుకో

అతడు : చిలకమ్మ ఎగిరేదీ, కలువమ్మ వాడేదీ, చెలియా నీవలపేమో కలకాలం నిలిచేది

చిలకమ్మ ఎగిరేదీ కలువమ్మ వాడేదీ చెలియా నీవలపేమో కలకాలం నిలిచేది

తెలుసుకో తెలుసుకో తెలుసుకో తెలుసుకో

ఆమె : ఆఆఆఆఆ ఆఆఆఆఆ ఇంకా, చెప్పాలా సరికొత్త పాఠాలు, ఇంకా, చెప్పాలా సరికొత్త పాఠాలు

ఆమె : నీ చూపు సోకగానే నా చెంప కందిపోయె,

అతడు : ఆఆఆఆ ఆఆఆ

ఆమె : నీ చూపు సోకగానే నా చెంప కందిపోయె, నీ మోము చూడగానే నా మేను పొంగిపోయే,

నీ మోము చూడగానే నా మేను పొంగిపోయే ఎందుకో తెలుసుకో ఎందుకో ఓ ఓ ఓ తెలుసుకో

అతడు : నీ చెంప చిగురింత, నీ మేని పులకింత, కనరాని ఒక వింత కావాలి మరికొంత నీ చెంప చిగురింత,

నీ మేని పులకింత, కనరాని ఒక వింత కావాలి మరికొంత తెలుసుకో తెలుసుకో తెలుసుకో తెలుసుకో

అతడు & ఆమె : అ అనురాగం ఆఅ ఆనందం అక్షరాలు అవే అయినా అర్థాలు వేరు,

అక్షరాలు అవే అయినా అర్థాలు వేరు

అతడు : చెప్పండీ సరికొత్త పాఠాలు

ఆమె : ఇంకా చెప్పాలా సరికొత్త పాఠాలు,.



Contributed By: Mohini Somavajhala

www.telugulyrics.org